మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

మున్సిపాలిటీల్లో అన్ని రకాల పన్ను బకాయిలను వసూలు చేయాలి..

నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : జిల్లాలోని మూడు మున్సిపాలిటీల్లో అన్ని రకాల పన్ను బకాయిలను వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని వి డియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పా టు చేసిన మున్సిపల్ కమిషనర్లు, మేనేజర్, ఇంజనీర్, అకౌంటెంట్ల సమావేశంలో అదనపు కలెక్టర్ మా ట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఆస్తి పన్నులను మార్చి నెలాఖరు లోపు వసూలు చేయాలన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

మున్సిపాలిటీల వారిగా ఆస్తిపన్ను లక్ష్యాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆస్తి పన్నులతో పాటు ట్రేడ్‌లైసెన్స్ ఫీజులు, మున్సి పల్ దుకాణ సముదాయాల అద్దె బకాయిలను వెంటనే వసూ లు చేయాలన్నారు. ముఖ్యంగా పారి శుద్ధ్య నిర్వహణపై కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచిం చారు. కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేయించాలని దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయించాలని శానిటేషన్ అధికా రులను ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. మున్సిపాలిటీల్లో కొనసాగుతున్న ప్రగతి పనుల గురించి ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి నిర్మాణ పనులను వేగిరం చేయాలని చెప్పారు. కొత్తగా చేపట్టే పనులకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇంజనీర్లకు సూచించారు. కార్యక్రమంలో నారాయణపేట మున్సిపల్ కమిషనర్ సునిత, ఇంజనీర్ మహేష్, ఇంఛార్జి మేనేజర్ మహ్మద్ యూసుఫ్, ఆర్ఐ అజీమ్, మక్తల్, కోస్గి మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్స్ ప్రారంభం..

తొలిరోజు 176 మంది గైర్హాజరు..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్ర యోగ పరీక్షలు ప్రశాంతంగా ప్రారం భమైనట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొదటి స్పెల్‌లో భాగంగా 17 కళాశాలల్లో జ నరల్ ప్రాక్టికల్స్, 10 కళాశాలల్లో ఒకేషనల్ ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షల కన్వీనర్ డా.శ్రీధర్ సుమన్ పలు పరీక్షా కేం ద్రాలను సందర్శించి పలు సూచన లు చేశారు. కళాశాల సిబ్బంది వి

ద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు పకడ్బం దీగా నిర్వహించడానికి అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పరీక్షల ఉదయం 9 గం.ల నుండి 12 గం.ల వరకు మధ్యాహ్నం 2 గం.ల నుండి 5 గం.ల వరకు నిర్వహించారు. ఉదయం జనరల్ 648 విద్యా ర్థులకు గాను, 631 మంది విద్యార్థులు హాజరుకాగా, 17 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషన ల్ 1139 మంది విద్యార్థులకు గాను, 1036 మంది విద్యార్థులు హాజరుకాగా, 103 మంది విద్యా ర్థులు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జనరల్ 541 విద్యార్థులకు గాను, 528 మంది విద్యార్థులు హాజ రుకాగా, 13 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ 1097 విద్యార్థులకు గాను, 1054 మంది విద్యార్థులు హాజరు కాగా, 43 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.

జిపి భవనానికి తాళం వేసిన కాంట్రాక్టర్

మాగనూరు, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : మాగనూరు జిపి భవనానికి గురువారం కాంట్రాక్టర్ శ్రీని వాసులు తాళం వేశారు. జిపి భవ నం కట్టి ఆరు సంవత్సరాలు గడిచి న సోషల్ ఆడిట్ అమౌంట్ ఇవ్వ కుండా అధికారులు ఒకరిపై ఒకరు నెట్టుకొని ఇబ్బందులకు గురి చేస్తు న్నారని ఆగ్రహించి మాగనూరు ఎంపిడిఓకు జిపి భవనానికి తాళం వేస్తున్నట్లు వినతి పత్రం అందించి నట్లు కాంట్రాక్టర్ తెలిపారు. బిల్లు విషయమై గతంలో ఎంపిడిఓ, కలెక్టర్‌లకు వినతి పత్రాలు ఇచ్చినా

ఫలితం లేదన్నారు.అప్పటి మంత్రి జూపల్లికృష్ణారావు ప్రారంభించిన భవనం బిల్లు చెల్లించకపోవ డంతో అసహనం వ్యక్తం చేశారు. అప్పులు చేసి జిపి భవనానికి, సిసి రోడ్లు పూర్తి చేశానన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగులక్షల 80 వేల రూపాయలు తక్షణమే చెల్లించాలని ఆయన కోరారు.

కన్న తల్లిని కడతేర్చిన కొడుకు..

పెద్దమందడి,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : జన్మనిచ్చిన తల్లిని కడతేర్చిన ఘటన వనపర్తి జిల్లా పెద్ద మందడి మండల పరిధిలోని అమ్మ పల్లి గ్రామం,బండకాడి తండాలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపి న వివరాల ప్రకారం..గురువారం ఉదయం బండకాడి తండాకు చెం దిన వత్తేవత్ చిన్నమ్మ(50)ను తన పెద్ద కుమారుడు వత్తేవత్ రాజు (35) కిరాతకంగా కత్తి పీటతో తల్లి గొంతు కోసి హత్య చేశాడు,సమా చారం అందుకున్న ఎస్సై హరిప్ర సాద్ సంఘటన స్థలం చేరుకొని వివరాలు సేకరించి.విచారణ చేప ట్టారు.కుటుంబ సభ్యులు,స్థానికుల ఆధ్వర్యంలో వత్తేవత్ చిన్నమ్మ మృ

విచారణ నిమిత్తం సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ రత్నం,ఎస్.ఐ హరిప్రసాద్ (ఇన్‌సెట్లో) చిన్నమ్మ మృతదేహం

త దేహాంను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు.ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ...హైదరాబాద్‌లో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న రాజు అనారోగ్యంతో ఇం టికి వచ్చాడని,కుటుంబ కలహాల కారణంగా,తాగిన మైకంలో తన తల్లిని హతమార్చినట్టు ప్రాథ మిక విచారణలో తెలిందని,నిందితుగు రాజు నాయక్ పరారీలో ఉన్నాడని,కేసు నమోదు చేసి,ద ర్యాప్తు చేస్తున్నామని సీఐ రత్నం,ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు.సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని ఎస్సై హరిప్రసాద్ తెలిపారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధానధ్యేయం..

- నార్లోనికుంట,చిన్నరాజమూర్‌లలో అభివృద్ధి పనులకు భూమిపూజ

దేవరకద్ర,ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధానధ్యేయమని దేవరకద్ర ఎమ్మె ల్యే జి.మదుసూధన్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం నార్లోనికుంట, చిన్నరాజమూర్ గ్రామాలలో గురు వారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏ ర్పాటు చేసిన సమావేశాలలో ఎమ్మె ల్యే ప్రసంగించారు. అర్హులందరికి పార్టీలకు అతీతంగా పారదర్శకంగా ప్రభుత్వ పథకాలను అందజేస్తా మ న్నారు.అర్హులైన నిరుపేదలకు అరు గ్యారంటీలే అమలే లక్ష్యంగా ప్రజా పాలన అందజేస్తామన్నారు.ఈ సం

సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

దర్భంగా నార్లోనికుంటలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి,సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు.అలాగే చిన్నరాజమూర్‌లో హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించా రు.సిసి రోడ్ల నిర్మాణానికి కూడ భూమిపూజ చేశారు.అలాగే పదవికాలం ముగియడంతో ఆయా గ్రామాలలో సర్పంచ్,వార్డు సభ్యులకు ఎమ్మెల్యే సన్మానించారు.ఆయా గ్రామాలలో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు.ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

దేవస్థానంలో ఎమ్మెల్యే పూజలు.. దేవరకద్ర మండలం చిన్నరాజమూర్‌లోని ఆంజనేయస్వామి దేవ స్థానంలో గురువారం ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా దేవా లయాలనికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయమర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైసింగ్ కార్యదర్శి అరవిందర్‌కుమార్‌రెడ్డి,యంపీడీఓ శ్రీనివాస్,కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిల్‌రె డ్డి,నాయకులు భరత్,రామంజనేయులు,లక్ష్మీకాంత్‌రెడ్డి,రాఘవేందర్‌రెడ్డి, జయమ్మ,చెన్నకేశవులు, చందూగౌడ్,గోపాల్,గౌస్‌పాష,గోవర్ధన్,ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ దాడులలో నాలుగు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిట్యాలవాగు నుండి అక్రమంగా ఇసుక తరలి స్తున్న సమయంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి చిట్యాల గ్రామ శివారులో నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. జి. వెంకటేష్ తండ్రి హనుమంతు చిట్యాల గ్రామం, ఓనర్ బి. తి మ్మప్ప, డ్రైవర్ లింగప్ప తండ్రి చిట్యాల గ్రా మం ఓనర్ మారుతి తండ్రి హన్మంతు, డ్రైవర్ భూత్పూర్ అనిల్‌కుమార్ తండ్రి వెంకటేష్, ఓనర్ భూత్పూర్ వెంకటేష్, ఆశప్ప, భూతూపర్ శివకుమార్ తండ్రి సాయప్పలు ఉన్నారు. డ్రైవర్లు, ఓనర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందని మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టి చూసుకుంటా..!

ఆర్టీసీ బస్సు నుంచి బెంజ్ కార్ వరకు ఏం చేసి సంపాదించారు
భార్య మెడలో నగలు అమ్మి అభివృద్ధి పనులు చేసిన...
సర్పంచులకు బిల్లులు చెల్లించని మీరు సర్పంచుల బాగు గురించి మాట్లాడడం హాస్యాస్పదం...
ఎంపీ పదవికి అడ్డొస్తుందని భావిస్తే అధికార ప్రతినిధి బాధ్యతలకు రాజీనామా చేస్తా...మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి
అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ క్యాడర్ బాగా పనిచేసింది...రాష్ట్ర యువజన సంఘం నాయకులు శివసేన రెడ్డి
ప్రజా కృతజ్ఞత సభలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 01,ప్రభాతవార్త : తనను ఎమ్మెల్యే గెలి పించేందుకు పనిచేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తను,గుండెల్లో పెట్టి చూసుకుంటానని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.గురువారం తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ మల్లురవి రాష్ట్రయువజన అధ్యక్షులు శివసేన రెడ్డిలు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడు తూ..కాంగ్రెస్ పార్టీ తరపున తాను ఎన్నికల బరిలో ఉన్న సమయం లో కొన్ని గ్రామాలకు పోలేకపోయినా కొందరి కార్యకర్తలను కలవలేక పోయినా వారు గొప్ప మనసుతో కాంగ్రెస్ పార్టీకి ఓటెసి తనను ఎమ్మెల్యే గెలిపించినందుకు హృదయపూర్తక కృతజ్ఞతలు తెలియజే స్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.బి ఆర్ఎస్ పదేళ్ల పాలనలో సర్పం చుల బాగోగులను పట్టించుకోని ప్రభుత్వం నేడు సర్పంచుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే విమర్శించారు.మొ న్నటిదాకా స్థానికంగా మంత్రిగా కొనసాగిన వ్యక్తికి ప్లానింగ్ బోర్డ్ కమిషన్ వైస్ చైర్మన్ పదవి పొందిన నాడు తిరుపతికి వెళ్లేందుకు దారి ఖర్చులకు సహాయం చేసింది నేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆర్టిసీ బస్సులో ప్రయాణం చేసే వ్యక్తి నేడు ఎన్ని కబ్జాలకు పాల్పడి తే నేడు బెంజ్ కార్లో తిరుగుతున్నాడో ప్రజలకు చెప్పాలన్నారు. కాం గ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల గురించి ఇష్టానుసారంగి మాట్లాడితే మేము అంతకు రెండింతలు మాట్లాడాల్సి వస్తుందని మీరు గుండు. మాదితో గుచ్చితే మేము గడ్డపారతో కుచేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు.అధికారంలో లేని నాడో మీ తాటాకు చప్పుల్లకు భయపడ లేదని నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని మర్చిపోకూడదన్నా రు.రామన్న కాలంలో తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడం ఖాయమని రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో మేఘా రెడ్డి అదే పనిలో ఉంటారని హెచ్చరించా రు. సమవుజ్జి కాదన్నా నాయకులు నేడు ఓటమిపాలై వి శ్రాంతి తీసుకుంటున్నాడని సమవుజ్జి నేడు ఎవరికి లేదని ఎమ్మెల్యే ఎద్దేవ చేశారు.ఈసందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు సర్పంచ్లు ఎంపీటీసీలు మల్లురవికే ఎంపీ టికెట్లు కేటాయించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు.

ఎంపీ పదవికి అడ్డొస్తుందని భావిస్తే అధికార ప్రతినిధి బాధ్యతలకు రాజీనామా చేస్తా...మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి

నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ బరిలో తానే ఉంటానని ఎంపీ పదవికి అడ్డొస్తుందని భావిస్తే అధికార ప్రతినిధి బాధ్యతలకు రాజీ నామా చేస్తారని ఆయన అన్నారు.పార్లమెంట్ కు పోటీ చేసేందుకు ఆప్లై చేశానని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని నియోజకవర్గ ప్రజలు ఛా లెంజ్‌గా తీసుకొని గెలిపించడం హర్షించదగిన విషయమని ఆయన పేర్కొన్నారు.ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగి న బుద్ధి చెప్పారని పోలీసులతో కేసులు పెట్టించి బిఆర్ఎస్ నాయ కులు మరి ఇబ్బందులకు గురి చేశారని ఆయన తెలిపారు.పోరాటా నికి రేవంత్ రెడ్డి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి అవ్వడం అందరికీ శుభ సూచకమన్నారు.ఎమ్మెల్యే ఎంపీ,సీఎం లాంటి పదవులు ఎక్కడి నుంచో రావని ప్రజలు ఆశీర్వాదంతోనే ఇలాంటి పదవులు పొందు తామన్నారు.గత పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో ప్రజా భవన్ చుట్టూ కంచ నిర్మించి ప్రజలకు ప్రభుత్వ పాలనకు దూరం చేశారని నేడు అలాంటి ఇబ్బంది ఏమి లేకుండా కంచెను తొలగించి సమస్యలను తెలుసుకుంటున్న ఏకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆయన వ్యా ఖ్యానించారు.ముఖ్యమంత్రి తో పాటు వారి సమస్యకు సంబంధించి న అందరు మంత్రులను అధికారులను కలిసి సమస్యలు పరిష్కరిం చుకుంటున్నారని ఆయన వివరించారు.తనను ఎంపీగా గెలిపించాల ని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభివృద్ధికి తను ఎల్లవేళలా సహకరి స్తానని సూచించారు.ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిల పనిచేసి కాంగ్రెస్‌పార్టీని ఢిల్లీలో జెండా ఎగరవేసే చేయాలని ఆయన కోరారు.

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ క్యాడర్ బాగా పనిచేసింది.. రాష్ట్ర యువజన సంఘం నాయకులు శివసేన రెడ్డి

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ క్యాడర్ బాగా పనిచేసిందని రాష్ట్ర యు వజన సంఘం నాయకులు శివసేనరెడ్డి అభినందించారు.కాంగ్రెస్ ప్ర భుత్వ పాలనలో ప్రభుత్వ పథకాలు మొట్టమొదటగా కాంగ్రెస్ కార్య కర్తలకు అందుతాయని తదనంతరం అర్హులైన వారందరికీ పథకాల ను జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఎంపీ ఎలక్షన్లో మల్లు రవి ని గెలిపించాలని బిఆర్ఎస్,బిజెపి ఓకటినని ఎవరికి ఓటు వేసినా ఫలితం ఉండదన్నారు.రాబోయే రాబోయేఎన్నికల్లో అస్సాంలో కాం గ్రెస్ పార్టీని విజయం సాధిస్తుందన్నారు.శ్రీరాముడు కేవలం బిజెపి పార్టీకే కాదని భారత దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆరాధ్య దైవం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు,ఎస్సీ జడ్పీటీసీ లు,ఎంపీటీసీలు సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తాం..

పార్లమెంట్ ఎన్నికల్లో 17 ఎంపి స్థానాలు కాంగ్రెస్ గెలుస్తుంది
గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తాం
ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మల్లురవి

గద్వాల ప్రతినిధి,ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 17 ఎంపి స్థానాలను గెలుస్తుందని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి జోగులాంబ గద్వాల జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకొస్తారని ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకు లు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిని గెలిపి చాలని ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీఎంపి మల్లురవి కార్యకర్తల కు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ఎంపి మల్లురవిని ఇటీవల ఢిల్లీ అధికార ప్రతినిధిగా నియమించడంతో రెండు రోజు ల క్రితం ఆయన ఢిల్లీలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ నేప థ్యంలోనే గురువారం గద్వాల పట్టణంలోని జమ్మిచేడు సిఎన్, జి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయ న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఢిల్లీ అధికా ర ప్రతినిధిగా ఎన్నికైన మాజీ ఎంపి మల్లురవిని జడ్పీ ఛైర్మన్ సరిత తిరుపతయ్య, మాజీజడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్, కాం గ్రెస్ ముఖ్య నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఢిల్లీ అధికా ర ప్రతినిధి మాజీ ఎంపి మల్లురవి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో అమలు చేస్తుందని ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ ముఖ్య నాయకు లు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జోగులాంబ జిల్లాలోని గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు

మాజీ ఎంపి మల్లురవిని సత్కరించిన జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, మాజీ జడ్పీ ఛైర్మన్ బండారి భాస్కర్

మంజూరు చేస్తుందన్నారు. అనంతరం జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల, అలంపూ ర్ నియోజకవర్గాలు అన్ని రంగాలలో వెనుకబడ్డాయని ప్రభు త్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జోగులాంబ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు మీ సహకారం కావాలని అలాగే ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలుపుకోసం ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం పథకాలను పార్టీలకతీతంగా పేద వర్గాల ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, బలిగెర నారాయణరెడ్డి, మధుసూదన్‌బాబు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ శంకర్, వెంకటరమిరెడ్డి, కృష్ణారెడ్డి, ఇసాక్, పట్టణ కౌన్సి లర్లు, మాజీ కౌన్సిలర్లు, గద్వాల మండల నియోజకవర్గంలోని మండలాల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేరేడుగాం పక్షమాద్రి విరక్త మఠంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..

మక్తల్,ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : మక్తల్ నియోజకవర్గం నేరేడుగాం పక్ష మాద్రి విరక్త మఠంలోని సిద్ధ లింగస్వామిని సిడబ్ల్యుసి మెం బర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీ హరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విరక్తి మఠం చరి త్ర వివరాలను స్వామిని అడి గి తెలుసుకున్నారు. అనంత

స్వామీజీతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

రం పక్కనే ఉన్న భీమా ప్రాజెక్టులో అంతర్భాగంగా నిర్మించిన సంగంబం డ రిజర్వాయర్ రెండోరోజు గురువారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి సంగంబండ రిజర్వాయర్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి సం గంబండ రిజర్వాయర్ ముంపు గ్రామాలకు నష్టపరిహారం మంజూరు, పునరావాస కేంద్రాలు నిధుల మంజూరి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి పరుస్తామని చెప్పారు. రిజర్వాయర్ వద్ద అభివృద్ధి పనులు చేపట్టి హరిత హోటల్ ఏర్పాటు చేయడం ద్వారా ఈప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దే అవకాశం ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమం త్రిని కలిసి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని చల్లా వంశీచందర్‌రెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని చిట్యాల, ఖానాపురం మీదుగా పాదయాత్ర చేస్తూ స్థానిక పురవీధుల గుండా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ప్రసంగించారు. నియోజకవర్గం వ్యాప్తంగా వాకిటి శ్రీహరిపై ఉన్న ఆదరాభిమానాలు రాబోయే ఎన్నికల్లో కూడా మీ బిడ్డ వంశీచంద్‌రెడ్డిపై ఉండాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్ర మంలో మాజీ జడ్పీటిసి జి. లక్ష్మారెడ్డి, ఎంపిపి చంద్రకాంత్‌గౌడ్, బాలకృ ష్ణారెడ్డి, గవినోళ్ల గోపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ చందాపూర్ రాము లు, పారేవుల విష్ణువర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో గ్రామాల గణనీయ అభివృద్ధి..!!

- పదవీకాలం పూర్తి సందర్భంగా సర్పంచులు, ఉప సర్పంచులకు ఘన సన్మానాలు..
- అన్నాసాగర్‌లో సర్పంచులు,ఉప సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : సర్పంచుల పదవీకాలం పూర్త యిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం భూత్పూర్ మండలంలోని ఆల స్వగ్రామం అన్నాసాగర్‌లో నియో జకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శాలువలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.గ్రామాల్లో సర్పంచులు,ఉప సర్పంచుల సేవల్ని మాజీ ఎమ్మెల్యే ఆల కొనియాడారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మె ల్యే ఆల సతీమణి ఆల మంజుల,ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక రెడ్డి, వామన్‌గౌడ్,గుంతమౌనికలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం సర్పం చులు,ఉప సర్పంచులు అలుపెరుగకుండా శ్రమించి తమ పరిధిలోని గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడ్డారని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్ర భుత్వ పాలనలో గ్రామాల అభివృద్ధి గణనీయంగా జరిగిందని అన్నా రు. నియోజకవర్గంలో లెక్కకు మించిన చెక్‌డ్యాంలు నిర్మించి, భూగ ర్భ జలాలను పెంపొందించి వ్యవసాయం,తా

శాంతికి చిహ్నం బుద్ధుడు...

వనపట్లలో బుద్ధుడి విగ్రహావిష్కరణ..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: సమాజ శాంతిదూత, ప్రేమ, అహింసా, కరుణ, జ్ఞానం, తాత్విక బోధనలకు చిహ్నం బుద్ధుడని ఆయన చూపిన మార్గం చిరస్మరణీయమని ఆయన బాటలో మనం ప్రయాణించాలని వనపట్ల గ్రామ సర్పంచ్ రజితామన్యంరెడ్డి అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో బుద్ధ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధ విగ్రహాన్ని సర్పంచ్ రజితమన్యప్‌రెడ్డి ప్రతిష్టించారు. బుద్ధవిగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రజిత మాట్లాడుతూ బుద్ధుని బోధనలను, ఆయన మాటలు, ఆయన చూపిన మార్గాన్ని అందరు అనుసరించాలన్నారు. బుద్ధుడిని ఆదర్శంగా తీసుకున్న అశోకుడు బౌద్ధాన్ని ఆచరించి అమలు చేశారని, ఆయన నాటి చెట్లే నేడు మన ఊపిరిగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో వనపట్ల సుబ్బయ్య, గ్రామస్తులు కవులు కందికొండ మోహన్, ఎదిరేపల్లి కాశన్న, ముచ్చర్ల దినకర్, కల్వకోలు మద్దిలేటి టీచర్ లక్ష్మారెడ్డి, మన్యపురెడ్డి రాములు, రాజవర్ధన్‌రెడ్డి, కుర్మయ్య, తిరుపతయ్య, కృష్ణయ్య, వెంకటాచారి తదితరులు ఉన్నారు.

తిరుమలగిరిలో సిసి రోడ్డు ప్రారంభించిన సర్పంచ్..

బాలానగర్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : బాలానగర్ మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో 10 లక్షల రూపాయలతో నూతనంగా పూర్తి చేసిన సిసి రోడ్డును ప్రారంభించినట్లు తిరుమలగిరి గ్రామ సర్పంచ్ నేనావత్ కేస్లీ తెలిపారు. గురువారం ఈ మేరకు గ్రామ ఉపసర్పంచ్ శేఖర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాఘవేంద్ర, అలాగే పెద్దబాయి తాండ గ్రామ పంచాయతీ సెక్రెటరీ వినయ్ గౌడ్, బాలానగర్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేనావత్ జగన్‌నాయక్ తదితరులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో తిరుమలగిరి గ్రామ వార్డు సభ్యులు కిశోర్, చంద్రప్ప, బుజ్జి, చంద్రమౌళి, తిరుపతినాయక్, శ్రీశైలం, చందర్, పోచయ్య, తిరుమలయ్య, రవి, రాజు, భాస్కర్, అంజయ్య, మైసయ్య, బిచ్య, చెన్నయ్య, శ్యాం, బోజ్యా, దేవ్య, మోహన్, నర్సింలు, నాగేష్, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగుదాం..

విగ్రహదాత కల్పన బచ్చిరెడ్డి

కోయిల్‌కొండ, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : వివేకానంద స్ఫూర్తితో సమాజంలోని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని విగ్రహదాత మండలంలోని ఖాజీపూర్ సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో నూతన వివేకానంద విగ్రహాన్ని ఆయన ప్రతిష్టించారు. కోయిల్‌కొండలోని శ్రీ రామాంజనేయ యువజన సంఘం, గ్రామ సర్పంచ్ బి. కృష్ణ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. కార్యక్రమానికి మండలంలోని అన్ని పార్టీల నాయకులు యువజన సంఘాల నేతలు హాజరై కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగింది. విగ్రహదాత అయిన కల్పన బచ్చిరెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడం ప్రతి ఒక్కరు అలవార్చుకోవాలన్నారు. మండలంలో సేవా కార్యక్రమాలు చేయడానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపిపి శశికళ, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. రవి, ఎంపిటిసిలు రోజాజగన్‌గౌడ్, ఆంజనేయులు యాదవ్, సర్పంచ్‌లు రాము, సత్యమ్మ నాగన్న, రామాంజనేయ యువజన సంఘం అధ్యక్షులు బి. వెంకట్‌నారాయణ, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శివనామ స్మరణతో మారుమోగిన శేరి వెంకటాపూర్..

పూజా కార్యక్రమానికి హాజరైన గురుస్వామి శివకుమార్

కోయిల్‌కొండ, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : మండల పరిధిలోని శేరి వెంకటాపూర్ గ్రామంలో గురువారం నిర్వహించిన జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ కార్యక్రమ నిర్వహణకు కానాయపల్లి గురుస్వామి శివకుమార్ హాజరై జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కొనసాగించారు. ముందుగా స్వామివారికి పంచామృత అభిషేకం, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజ కార్యక్రమానికి మండలం నుంచి శివస్వాములు, ఇతర మండలాల నుంచి సైతం శివస్వాములు భారీగా తరలివచ్చారు. శివస్వాముల మహాపడిపూజ కార్యక్రమాన్ని తిలకించడానికి గ్రామస్తులు భారీఎత్తున తరలివచ్చి స్వామివారి సన్నిధిలో పాల్గొన్నారు. శివస్వాములు భజన సంకీర్తనలతో ఆడిపాడుతూ చూపరులను సైతం ఆకట్టుకోవడం జరిగింది. కార్యక్రమంలో గురుస్వాములు యాదయ్య, వీరేష్, పిట్ల రాజు, కృష్ణప్రభ, నర్వ రమేష్, చిన్నా, పారుపల్లి రవికుమార్, శివస్వాములు హరీష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జీఎంఆర్

కొత్తకోట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : కొత్తకోట మండలం నిర్వేన్ గ్రామంలో గురువారం వార్త దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండేదే పత్రికలు అని ఎమ్మెల్యే జీఎంఆర్ అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వార్త రూపంలో ప్రజలకు అధికారులకు తెలియజేసేదే దినపత్రికలు అని అన్నారు. కష్టాలకు, నష్టాలకు నముకున్న వృత్తికి న్యాయం చేస్తున్న వికేకరులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్త జర్నలిస్ట్ ధనుష్, రావుల జితేంద్ర నాథ్ రెడ్డి, రావుల కార్ణకర్ రెడ్డి, నిర్వేన్ సర్పంచ్ విశ్వనాథం, జిల్లా కార్యదర్శి బోయజ్, బిచుపల్లి యాదవ్, మున్సిపల్ కో ఆప్షన్ మిషేక్, యువ న్యాయవాది మునగారి కృష్ణ, గొల్లబాబు, కృష్ణారెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, సాయిలు యాదవ్, రమణ, నవీన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ మండలలో ఛలో అభియాన్

కార్యక్రమంలో పాల్గొన్న అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు

మల్దకల్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: గురువారం మల్దకల్ మండల కేంద్రంలోని ఛలో ప్రల్లెకు పోదామని అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు మండల నాయకులు పాల్గొని ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఈ నెల 4వ తేదిన 8 వ తేది వరకు ప్రతి ఒక్క పోలింగ్ బూతులలో ఒక్కొక్క కార్యకర్త 24 గంటల గ్రామంలో ఉండి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయో లేదా తెలుసుకుని ఆ యొక్క పోలింగ్ బూతులలో కమిటీలు పూర్తిగా వేయడం జరిగిందా లేదా అని సున్నా ప్రముఖులు నియమించారా లేదా అని ఆ 24 గంటలు సమీక్ష చేయాలని అన్నారు. వీరిని ప్రవాసి కార్యకర్త అని అంటారు. ప్రజల అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించాలని ఈ కార్యక్రమం నియోజకవర్గం అన్ని పోలింగు బూతులలో ఉంటుందని జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 700 గ్రామాలలో ఈ కార్యక్రమం ఉంటుందని, దేశంలో ఏడు లక్షల గ్రామాలలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాల్వాయి రాములు, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లెందొడ్డి వెంకటేశ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాగిమన్ తిమ్మారెడ్డి, సీనియర్ నాయకులు అమరవాయి మురళీధర్ రెడ్డి, దామ వెంకటేశ్, కృష్ణంరాజు, తిరుపతిరెడ్డి, శేషంపల్లి నర్సింలు, గోకారి తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ అధినేతను కలిసిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. గజ్వేల్ నియోజవకర్గ శాసన సభ సభ్యుడిగా తెలంగాణ అసెంబ్లీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా తుంటి ఆపరేషన్ అనంతరం మొదటి సారి బయటికి వచ్చిన కేసీఆర్‌ను కలిసేందుకు మాజ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రస్తుతం ఎమ్మెల్యేలు అసెంబ్లీకి తరలివచ్చారు. ఈసందర్భంగా కేసీఆర్‌కు శ్రీనివాస్‌గౌడ్ బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాసేవ చేసే వారు ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారు..

-పదవులు కాదు ప్రజాసేవే శాశ్వతం...

-పదవి కాలం ముగిసిన సర్పంచ్‌లకు ఘన సన్మానం

-రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: ప్రజా సేవలకు అంకితభావంతో పనిచేసే వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని, పదవులు శాశ్వతం కాదు ప్రజా సేవే శాశ్వతమని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ సామ మనోహర చెన్నకేశవ అధ్యక్షతన నిర్వహించిన సర్పంచ్‌ల వీడ్కోలు సమావేశానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల ప్రగతి తోనే దేశం పురోగాభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాల్లో సుపరిపాలనందిస్తూ పల్లె ప్రగతికి పాటు పడే ప్రజా ప్రతినిధులకు ప్రజలు అండగా నిలుస్తారన్నారు. అన్ని బలాల కన్న ప్రజా బలం గొప్పదని, ప్రజా బలాన్ని పొందిన వాడు నిజమైన నాయకుడవుతారన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సర్పంచ్‌లు వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అట్టడుగున ఉన్న నిరుపేదలకు అందే విధంగా పనిచేస్తూ అందరికి స్ఫూర్తిగా నిలిచిన సర్పంచ్‌ల సేవలను కొనియాడారు. అనంతరం సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో సర్పంచ్‌లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్‌గౌడ్, ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీఓ దేవేందర్, కోఆప్షన్ సభ్యులు రుక్నోద్దిన్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి

సర్పంచ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..

అలంపూరు ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: భారత ప్రధాని నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వంలో అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని గద్వాల బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మానవపాడు మండల కేంద్రంలో బిజెపి కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛలో అభియాన్‌లో భాగంగా బిజెపి కార్యకర్తలు ఒక గ్రామాన్ని ఎంచుకుని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ఇంటింటికి తిరిగి వివరించాలని సూచించారు. బిజెపి ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టిందని రాష్ట్రాలకు, మున్సిపాలిటీ మండలాలు, గ్రామాలకు ఇచ్చిన నిధుల నుండి ప్రతి లబ్దిదారులకు వివరించాలని సూచించారు. గ్రామాల్లో వేసే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు ఎల్ఈడి లైట్ల వరకు అన్ని కేంద్ర ప్రభుత్వం నిధులేనన్నారు. పదికోట్ల మంది మహిళలకు ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన ఘనత బిజెపి ప్రభుత్వదేనన్నారు. అదే విధంగా కరోనా టీకా, కరోనా కష్టకాలంలో ప్రజలను అదుకున్నది. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ అని తెలిపారు. ప్రతి బిజెపి కార్యకర్త మండలంలో ఆయా గ్రామాలకు ఎంచుకుని 24 గంటల గ్రామంలో బస చేసి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న అభివృద్ధి సంక్షేమపథకాల గురించి గ్రామంలో ఇంటింటికి తిరిగి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మురళీ కృష్ణ, బలరాం రెడ్డి, లక్ష్మీ నారాయణ, ఈశ్వర్, నాగరాజు, జగన్ గౌడ్, సురేశ్, శేఖర్ నాయుడు, యోగేశ్వర్ , రాజు తదితరులు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి..

బిజెపి పార్టీలో చేరిన ధర్మవరం.. వీరాపురం గ్రామ యువకులు..

ఇటిక్యాల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వంలోనే గ్రామాలలో ఎంతో అభివృద్ధి జరిగిందని ప్రతి పనిలో 90 శాతం నిధులు కేంద్రానివేనని అలాగే రైతులకు ఎరువులు కూడా సబ్సిడీపై అందిస్తున్నరని త్వరలో జరిగే ఎంపీ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎర్రవల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశానికి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రభుత్వంలో మెడికల్ కాలేజీలు జాతీయ రహదారుల విస్తరణ, ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు పీఎం కిసాన్ పథకం కింద రైతులకు 6 వేల రూపాయలు గ్రామాలలో ఎల్ఈడీ లైట్లు ఇలా ఎన్నో రకాల పథకాలు గ్రామాలలో చేసినవి కేంద్ర ప్రభుత్వం నిధులేనని చెప్పిన పథకాలను ప్రజల్లోకి వెళ్లి ఇంటింటికి ప్రచారం నిర్వహించి బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలన్నారు. ఇదే సందర్భంగా ధర్మవరం, వీరాపురం గ్రామాల నుండి 20 మంది యువకులు, స్వచ్ఛందంగా బిజెపి పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జగదీశ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు తిమ్మరెడ్డి, మండల కార్యదర్శి జనార్దన్ రెడ్డి, నాయకులు పరుశురాం, మహేశ్, యాదగిరి, శంకర్, హరి, నాగరాజు, మల్లేష్, కృష్ణ, కళ్యాణ్, పరమేశ్, తదితరులు ఉన్నారు.

హమాలీ కార్మికులకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి

ఆర్థిక సాయం చేయాలి..సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్

కొత్తకోట, ఫిబ్రవరి 1, ప్రభాత వార్త : రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే ఆర్థిక సాయం అందించాలని సిఐటియు వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం కొత్తకోట మండల కేంద్రంలో కొనసాగుతున్న సివిల్ సప్లై గోదాం హమాలీ కార్మికులతో కలిసి సివిల్ సప్లై గోదాం అధికారి సత్యనారాయణకు సమ్మె నోటిసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని ప్రమాదంలో మరణించిన హమాలీల కు 10 లక్షలు నష్టపరిహారం సహజ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. సివిల్ సప్లై హమాలి కార్మికులకు నూతన రేట్లు ఒప్పందం అమలు చేయాలని కార్పొరేషన్ ఎలక్ట్రిషన్ స్టోర్ హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. 50 సంవత్సరాల పై బడిన హమాలీ లకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని గత 11 సంవత్సరాలుగా హమాలీ కార్మికుడు తిమ్మన్న మరణించిన నేటికీ నష్టపరిహారం ఇవ్వలేదని నాలుగు సంవత్సరాల క్రిందట చనిపోయిన హమాలీ శివ కు కూడా నష్టపరిహారం ఇవ్వలేదని వెంటనే అధికారులు హమాలి కార్మికుల సంబంధించిన నష్టపోయారని నిధులు అమలు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయినా 6 మందికి రిటైర్మెంట్ బెనిఫిట్ పిఎఫ్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీలు శివన్న, జి. రాములు, బాలయ్య, ఎం. వెంకటయ్య, రాములు, ఎం. రాము తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేస్తున్న కార్మికులు

కొండేరు సర్పంచులకు గ్రామస్తులు ఘన సన్మానం..

గజమాలతో సర్పంచు ఆయన సతీమణికు గ్రామస్తుల సత్కారం

ఇటిక్యాల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండేరు గ్రామ సర్పంచు ఈరన్న పదవికాలం నేటితో ముగియడంతో రామాభివృద్ధికి సర్పంచు ఈరన్న ఎంతో కృషి చేయడంతో గురువారం గ్రామంలో గ్రామస్తులు, వార్డు మెంబర్లు, అభిమానులు సర్పంచును ఆయన సతీమణిని సన్మానించారు. అలాగే క్రేన్ సహాయంతో పెద్ద గజమాలను తీసుకొచ్చి సర్పంచును ఆయన సతీమణిని సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో కూడా కొండేరు గ్రామం అభివృద్ధి చెందలేదని కెసిఆర్ ప్రభుత్వంలో మంజూరు చేసిన నిధులతో సర్పంచు ఈరన్న పాలనలోనే గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి అధికారులు కూడా గ్రామాన్ని తనిఖీ చేసే సమయంలో కొండేరు గ్రామానికి వచ్చేవారని నా అధికారులంతా గ్రామ అభివృద్ధిని అధికారులు మెచ్చుకుని సర్పంచు ఈరన్న ను అభినందించి వెళ్లారని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచు పదవి కాలం ముగియడంతో సర్పంచును గ్రామస్తులు వార్డు మెంబర్లు గ్రామ యువకులు, అభిమానులు ఆయనను ఆయన సతీమణిని ఘనంగా గజమాలతో శాలువా పూలమాలతో సత్కరించారు.

సర్పంచు పదవి కాలం ముగియడంతో కొండేరు సర్పంచును సత్కరించిన గ్రామస్తులు , అభిమానులు

రూ.9910 ధర పలికిన కందులు

దేవరకద్ర, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు గురువారం రైతులు 15 కింటాళ్ళ కందులను విక్రయానికి తీసుకవచ్చారు. వీటికిఅత్యధికంగా కింటాల్‌కు రూ.9910 ధర పలికింది. అతి తక్కువగా రూ.9860 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

బాధితురాలికి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

భూత్పూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త : గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న భూత్పూర్ మండలం ఎల్కిచర్ల గ్రామానికి చెందిన కుర్వ లలితమ్మకు మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రు.లక్షా 20వేల విలువ చేసి ఎల్ఓసీ చెక్కును కుటుంబ సభ్యులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి గురువారం అందజేశారు.

జడ్చర్ల నూతన రూరల్ సిఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

బాలానగర్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : జడ్చర్ల నూతన రూరల్ సిఐ నాగార్జునగౌడ్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేనావత్ మోహన్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. పార్టీలకతీతంగా ప్రజలందరికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో నేనావత్ శ్రీనాథ్, తిరుమలగిరి డిప్యూటి సర్పంచ్ శేఖర్ పాల్గొన్నారు.

ఉమ్రా యాత్రికులకు ఘన సన్మానం..

కొత్తకోట, ఫిబ్రవరి1, ప్రభాతవార్త: కొత్తకోటపట్టణంలోని 11వ వార్డుకు సంబంధించిన తహా రా భాను ఆమె భర్త నిజా ముద్దిన్ ఖురేషీ, బషీరా భాను ఆమె కుమారుడు సద్దాం ఖురేషీలు ఉమ్రా యాత్రకు వెళుతున్న శుభ సందర్భంగా గురువారం కొత్తకోట భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక హజ్, ఉమ్రాయాత్రికుల సంఖ్యను పెంచడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సబ్‌రెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర కిసాన్‌మోర్చా నాయకులు వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ కొమ్ముభరత్ భూషణ్, జిల్లా ఓబీసీ మోర్చానాయకులు బాలు, ప్రచారప్రముఖ్ గట్టుయాదవ్, భీమన్న యాదవ్, వెంకటేష్ యాదవ్, మదనాపురం మండల నాయకులు, హాజ, బాబుభాయ్, ఖురేషీ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ శివ సేనారెడ్డికి కేటాయించాలి..

జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ కొంకి రమేష్

గోపాలపేట, ఫిబ్రవరి1, ప్రభాతవార్త: నేడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి పార్లమెంట్ ఎం పీ స్థానం కోసం పోటీ చేసేందుకు ఎంపీ టికెట్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డికి కేటాయించాలని జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ చైర్మన్ కొంకి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం శివసేనారెడ్డి ఎంతో కృషి చేశాడని తెలిపారు. శివసేనారెడ్డి ఉద్యమాలు చేసి యువతకు అండగా నిలిచారని తెలిపారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిన కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేశాడని అన్నారు. పోరాటంలో తాను కాలు విరిగిన భయపడకుండా ముందుకు వెళ్లారని తెలిపారు. గత ప్రభుత్వం యువసేన రెడ్డి పై అక్రమ కేసులు బనాయించిన లెక్కచేయకుండా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశాడని అన్నారు. కాబట్టి పార్టీ కోసం ఎన్నో సేవలు అందించిన శివసేనా రెడ్డికి ఎంపీ టికెట్ ఇచ్చి పార్లమెంటు స్థానం కల్పిం చాలని కోరారు.

ఉన్నత లక్ష్యాల సాధనకు పదవ తరగతి తొలి మెట్టు...

విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్న ఎంపీపీ విజయ్ కుమార్, జడ్పీటీసీ బాసు శ్యామల

ధరూర్ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో పదవతరగతి విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమంను గట్టు మండలం మాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పీటీసీ బాసు శ్యామల పాల్గొన్నారు. ఎంపీపీ విజయ్ కుమార్ జడ్పిటిసి బాసు శ్యామల కలిసి విద్యార్థులతో ముచ్చటించారు. వారితో మాట్లాడి వారి జీవిత లక్ష్యంను అడిగి తెలుసుకుని బావితరాలకు ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. సమావేశంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు కూడా ఉత్సహంగా పాల్గొన్నారు. ఎంపీపీ విజయ్‌కుమార్ ముచ్చటిస్తూ వారి విద్య అభ్యసనతో పాటు వారి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి పరిశుభ్రతకు గురించి అడిగి తెలుసుకుని పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వివిధ రకాల సమస్యల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యల సాధన కోసం కృషి చేస్తామని జడ్పిటిసి ఎంపీపీ తెలియజేశారు. జడ్పిటిసి జిల్లా పరిషత్ నిధుల నుంచి రెండు లక్షలు మంజూరు చేసి పాఠశాల సమస్య సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఎంపీపీ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు వివరించారు. గట్టు మండలం పదవ తరగతి 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాసు శ్యామల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు సర్పంచు స

ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షులుగా ఎర్ర శ్రీనివాస్ ముదిరాజ్

నూతనంగా ఎన్నికైన ముదిరాజ్ సంఘం గ్రామ కమిటీ

వెల్దండ, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: మండల ముదిరాజ్ మహాసభ కమిటీ అధ్యక్షులు బాదేపల్లి మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వెల్దండ గ్రామ ముదిరాజ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎర్ర శ్రీనివాస్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా తుంగ కుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా తుంగ మల్లయ్య ముదిరాజ్, సహాయ కార్యదర్శిగా బయ్య విజయ్ ముదిరాజ్, కోశాధికారిగా అన్నెపు ప్రశాంత్ ముదిరాజ్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్ సమస్యలపై పోరాటం చేస్తామని, బీసీ డీ నుంచి బీసీ ఎ లోకి మార్చడానికి పోరాటం చేస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ క్యాసారపు వెంకటయ్య, నాయకులు బయ్య మల్లయ్య, లింగం ముదిరాజ్, బాలకృష్ణ, గోపాల్, తిరుపతయ్య, మాసుల బాలరాజు, బొక్కల శ్రీనివాస్, కృష్ణ, పిల్లి దేవేందర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి

-వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి

కల్వకుర్తి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి రామ్‌లాల్ పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని షెడ్యూలు కులా ల సంక్షేమ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రానున్న పదవ తంగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచేలా వార్డెన్‌లు చొరవ తీసుకోవాలన్నారు. విద్యార్థులతో మాట్లాడి వసతి గృహంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులకు అందిస్తున్న వసతులను ఆయన పరిశీలించారు. స్టోర రూమ్, వంట గదిని తనిఖీ చేసి విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలన్నారు. ఆయన వెంట అధికారులు, వార్డెన్‌లు ఉన్నారు.

విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలిస్తున్న అధికారి రామ్‌లాల్

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వెల్దండ, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08లో 10వ తరగతి విద్యాభ్యాసం పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో సమావేశమై పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళానాన్ని ఘనంగా నిర్వహించారు. అనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఒకరినొకరి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలిసిసహాపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాదవ్, మహేష్, శ్రీకాంత్, సద్దాం, జగదీష్, రాజు, మల్లేష్, నాగరాజు, తిరుపతి, శ్రీను తదితరులు ఉన్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన నేత కేసీఆర్

మాజీ సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైన తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల కాలంలో అభివృద్ధి పథంలో నడిపిన నేత మాజీ సీఎం కేసీఆర్ అని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. గురువారం మాజీ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కల్వకుర్తి చైర్మన్ ఎడ్మ సత్యం కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యోగలకు అవగాహన సదస్సు

అవగాహన సదస్సు పాల్గొన్న బాలుర వసతి గృహం అధికారి ఎం.పవన్‌కుమార్

వనపర్తి టౌన్ ఫిబ్రవరి1 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలోని గిరిజన వసతి గృహాలలో, ఆశ్రమ పాఠశాలలో కళాశాల వసతి గృహాలలో పనిచేసే కుక్కు, కామాటి 4వ తరగతి ఉద్యోగులకు వంట పద్దతులు, ఆహార భద్రత వసతి గృహాల శుభ్రత పై ఒకరోజు అవగాహన సదస్సు నిర్వహించినట్లు జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎం.శ్రీనివాస్ తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.శరత్ డైరెక్టర్ నరసింహ రెడ్డి ఆదేశానుసారం జిల్లాలోని వసతి గృహాలలో, ఆశ్రమ పాఠశాలలో కళాశాల వసతి గృహాలలో కుక్కు,కామాటి 4వ తరగతి ఉద్యోగులకు రుచి శుచి ప్రకారం వంట పద్దతులు, ఆహార భద్రత వసతి గృహాల శుభ్రతపై అవగాహన సదస్సును ప్రభుత్వ గిరిజన బాలుర కళాశాల వసతి గృహంలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా వసతి గృహాలలో, ఆశ్రమ పాఠశాలలో కళాశాల వసతి గృహాలలోపనిచేసే వసతి గృహాలఅధికారులు సిబ్బంది పాల్గొనడం జరిగింది. అంతేకాకుండా జోగులాంబ గద్వాల్ జిల్లా బాలుర వసతి గృహం అధికారి ఎం.పవన్ కుమార్, వారి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

ఎస్సీని కలిసిన ఎస్సైలు

నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: నూతన ఎస్సైలుగా బాధ్యతలు తీసుకున్న దామరగిద్ద ఎస్సై వసంత, మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మిరెడ్డి, మరికల్ఎస్సై మురళి,నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు, ధన్వాడ ఎస్సై రమేష్‌లు గురువారం జిల్లాఎస్పీ యోగేష్‌గౌతమ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి శుభాకాంక్షలు తెలిపి మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలు పరిరక్షించాలని ప్రజలు తీసుకొచ్చే ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా పరిష్కరించి వారికి భద్రతా, భరోసా కల్పించాలని సూచించారు.

సర్పంచ్‌గా గ్రామానికి సేవ చేసుకోవడం అదృష్టం

- వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి
- వెల్దండ గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అహర్నిశలు కృషి చేశారు : ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ
- ఘనంగా అభినందన సభ

వెల్దండ, ఫిబ్రవరి01 ప్రభాతవార్త: రెండుసార్లు సర్పంచ్‌గా ఎన్నికై గ్రామానికి సేవ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌ల పదవి కాలం ముగియడంతో మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డికి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ సునిత, సీనియర్ అసిస్టెంట్ రేవంత్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్‌తో పాటు వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మాట్లాడుతూ వెల్దండ గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అహర్నిశలు కృషి చేశారన్నారు. సర్పంచ్ పదవికే వన్నె తెచ్చేలా ప్రజా పాలన కొనసాగించారని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేశారని కొనియాడారు. వెల్దండ గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు దక్కేలా పాలన కొనసాగించి ప్రజలు మెచ్చిన నాయకుడిగా ఎదిగారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని సర్పంచ్‌కు ఎంపీడీఓ శ్రీనివాసులు బహుకరించారు. సన్మానించిన వారిలో రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు యెన్నం కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి గిరి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు విజయేందర్‌రెడ్డి, నాయకులు యాఖుబ్, క్యాసారపు వెంకటయ్య, భయ్యమల్లయ్య, తాటికొండ కృష్ణారెడ్డి, నాగేష్‌గౌడ్, జంగిలి యాదగిరి, రాంపురం శ్రీను, సమీర్ అహ్మెద్ షేక్, కిష్టాలు, ఎర్రశ్రీను, గ్రామవార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ

సర్పంచ్‌కు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని బహుకరిస్తున్న దృశ్యం

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మక్తల్, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం మెను ప్రకారం తప్పకుండా విద్యార్థులకు అందించాలన్నారు. ఎబివిపి నగర కార్యదర్శి వంశీ మక్తల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎబివిపి సభ్యులు పరిశీలించారు. పౌష్టికాహార పదార్థాలతో పాటు వంటకాలను రుచికరంగా వండాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి భోజనం చేశారు. భోజనాల గురించి విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఆహారంలో కొన్ని సమయాల్లో అంత రుచిగా ఉండడం లేదని మెనూ ప్రకారం కూడా అందడం లేదని కొందరు విద్యార్థులు తెలిపారు. ఈ విషయమై కాంట్రాక్టర్‌ను వివరణ అడగ్గ మెను వివరాలు తన దగ్గర లేవని అన్నారు. గురువారం సాయిబాబా ఆలయంలోకి ఎక్కువ విద్యార్థులు బోజనం చేయడానికి వెళ్తారని అందుకని మెను ఐటమ్స్ ప్రిపేర్ చేయలేదని సమాధామిచ్చారు. అనంతరం ఎబివిపి నగర కార్యదర్శి వంశి కలుగజేసుకుని కాంట్రాక్టర్ ఆహార పదార్థాల నాణ్యత మీద విద్యా ర్థుల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని మెను ప్రకారం మధ్యాహ్న భోజన పదార్థాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎబివిపి సభ్యులు వినయ్, రాజు, సురేష్, నితిన్, మురళీధర్, అనిల్ పాల్గొన్నారు.

విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎబివిపి నాయకులు

సర్పంచ్ పదవికి మాత్రమే విరమణ.. ప్రజాసేవ నిరంతరం

పదవికాలం ముగిసిన సర్పంచ్‌లకు రాజమణెమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

జాతీయ నంది అవార్డు గ్రహీత నూకల శంకర్‌బాబు

లింగాల, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : సర్పంచ్‌లకు పదవికి మాత్రమే విరణమ అని ప్రజాసేవ నిరంతరమని జాతీయ నంది అవార్డు గ్రహీత డా. నూకల శంకర్ బాబు అన్నారు.గురువారం లింగాల మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో పదవికాలం ముగిసిన ఆయా గ్రామాల సర్పంచ్‌లకు నూకల రాజమణెమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జాతీయ నంది అవార్డు గ్రహీత నూకల శంకర్‌బాబు మాట్లాడుతూ పల్లెల ప్రగతితోనే దేశం పురోభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామాలలో సురపరిపాలనందిస్తూ పల్లె ప్రగతికి పాటుపడే ప్రజా ప్రతినిధులకు ప్రజలు అండగా నిలుస్తారని అన్నారు. పదవి లేకపోయిన ప్రజల్లో ఉన్నప్పుడే నిజమైన నాయకుడు అవుతాడని పేర్కొన్నారు. గ్రామాల ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ప్రజల సహకారంతో పాలకవర్గాల అండదండలతో గ్రామాలను అభివృద్ధి దశలో ఉంచారన్నారు. ప్రజలకు ఎంత సేవ చేసినా తక్కువేనని, ప్రజాసేవ నిరంతర ప్రక్రియగా మార్చుకున్న నాయకుడికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. సర్పంచ్‌లు పదవి విరమణ చేశామని నిరుత్సాహ పడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఖిల్లాలో సర్పంచులకు ఘనంగా వీడ్కోలు

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి1, ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ కృష్ణానాయక్ అధ్యక్షతన సర్పంచులకు సన్మానం అనం తరం ఘనంగా వీడ్కోలు పలికారు.ఎంపీపీ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల పాటు గ్రామాలలో ప్రజల సహకారంతో పలు అభివృద్ధి పనులు చేప ట్టారని చెప్పారు.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సహకారం వల్ల నర్సరీలు పల్లె పార్కులు క్రీడా ప్రాంగణాలు వైకుంఠధామాలతో పాటు సిగ్రిగేషన్ షెడ్లను ఏర్పాటు చేశామన్నారు.రెండు సంవత్సరాలు కరోనా వలన సరిపడు నిధులు రాకపోయినా గ్రామాలలోని ప్రజలను కరోనా బారిన పడకుండా సర్పం చులు తగు చర్యలు తీసుకున్నారని చెప్పారు.గ్రామాలలో సిసి రోడ్లు అంతర్గాత మురుగు కాలువలను ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేశారని చెప్పారు. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు పరిశుభ్రతతో పాటు గ్రామాలలోని వీధులలో రోడ్లకు ఇరువైపులా ప్రభుత్వ స్థలాలలో చెట్లను నాటించి పల్లెల్లో పచ్చదనాన్ని చిగురింప చేశారని చెప్పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రానికి పలు కేంద్ర అవార్డులు అందాయని దీనికి సర్పంచులే కారణమన్నారు. సర్పంచుల పదవీకే విరామమని ప్రజలకు సేవ చేయటానికి ఎలాంటి విరామం లేదన్నారు.రేపటి నుండి గ్రామాలలో స్పెషలాఫీసర్ల పాలన వస్తుందని వారి సహకారంతో యధావిధిగా గ్రామాల అభివృద్ధికి సర్పంచులు అందరూ సహకరించాలన్నారు.సర్పంచ్ల అందరినీ శాలువాలు పూలమాలలు మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సామ్య నాయక్ మురళీధర్‌రెడ్డి ఎంపీడీవో విజయ్ కుమార్ ఎంపీ ఓ రాము పిఆర్ఏ ఈ కబీర్దాస్ అన్ని గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఖిల్లాలో సర్పంచులను సన్మానిస్తున్న దృశ్యం

వంతెన నిర్మాణానికై ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

చిన్నచింతకుంట, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: మండల పరిధిలోని చిన్న వడ్డెమాన్ నుంచి ఉండ్యాలకు వెళ్లి దారి మధ్యలోని మన్నెవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని గురువారం చిన్న వడ్డెమాన్, పెద్దవడ్డెమాన్ గ్రామాలకు చెందిన సుమారు 400ల మంది రైతులు ఎంపిటిసి స్వప్న శివకుమార్ ఆధ్వర్యంలో దమగ్నాపూర్‌లో ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. రెండు గ్రామాలకు చెందిన రైతులు తమ వ్యవసాయ పొలాలకు అదేవిధంగా ఉండ్యాల గ్రామానికి వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మన్నెవాగుపై వంతెన నిర్మాణం చేపడితే ఎలాంటి ఇబ్బందులు ఉండవని కావున మన్నెవాగుపై వంతెన నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయాలని రైతులు ఎమ్మెల్యేలను కోరారు. రెండు,మూడు రోజులలో సంబంధిత శాఖ అధికారులు వంతెన నిర్మాణ స్థలాన్ని పరిశీలించి అంచనాలను రూపొందిస్తారని ఎమ్మెల్యే రైతులకు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో విండో ఛైర్మన్ సురెందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

చిన్నచింతకుంట, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: ఉమ్మడి మండల పరిధిలోని ముచ్చింతల గ్రామానికి చెందిన దేవరకద్ర మార్కెట్ వైస్ ఛైర్మన్ దశరథరెడ్డి అన్న బాల్‌రెడ్డి గురువారం మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

● మాజీ మంత్రి చిన్నారెడ్డి

గోపాలపేట మండలం బుద్ధారంలో మృతుని కుటుంబానికి రెండు లక్షలు చెక్కును అందజేస్తున్న మాజీ మంత్రి చిన్నారెడ్డి

గోపాలపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీలో అనేక సేవ లందించి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీహరి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రమాద భీమా కింద రూ.రెండు లక్షలు అందజేసింది.గురువారం మాజీ మంత్రి భీమా చెక్కును నూతన కుటుంబానికి అందజేశారు.వనపర్తి జిల్లా గోపాలపేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన తోళ్ల శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ క్రియాశీల సభ్యత్వం పొందాడు.కాగా రోడ్డు ప్రమాదంలో తోళ్ల శ్రీహరి మృతి చెందాడు.కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేస్తూ క్రియాశీల సభ్యత్వం పొందాడు.దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం మృతి చెందడం వల్ల.అదని కుటుంబానికి ప్రభుత్వం రెండు లక్షలు మంజూ రు చేయడం జరిగింది.దీనితోటి చెక్కును మాజీ మంత్రి చిన్నారెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ పిసిసి సభ్యులు కిరణ్ కుమార్ దిలీప్ కుమార్ కొంకి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతిడి కుటుంబానికి ఆర్థిక సాయం

వనపర్తి టౌన్, ఫిబ్రవరి1, ప్రభాతవార్త: 26వ వార్డులో గాజుల పుష్పావతి అనారోగ్యంతో మరణించినా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 5000 ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని భరోసానిస్తూ మున్సిపల్ కోఆప్షన్ ఎస్‌కే ఖైరున్ షఫీ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

ఘనంగా సర్పంచ్‌లకు సన్మానం

అడ్డాకుల, ఫిబ్రవరి1 ప్రభాతవార్త: గత ఐదు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లుగా ఎన్నికై గ్రామాలను అభివృద్ధి సంక్షేమం వైపు తీసుకెళ్లిన సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో గురువారం అడ్డాకుల మండలం పొన్నకల్ గ్రామ సర్పంచ్ కల్పన విజకుమార్‌రెడ్డి, ఉప సర్పంచ్ చంద్రకళ, మన్యంకొండ, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జె. సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ నాయకులు సన్మానించారు. అదేవిధంగా అడ్డాకుల గ్రామ సర్పంచ్ మంజుల భీమన్న యాదవ్ మునగల శెట్టి బాలరాజు ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ యువకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ కావలి కృష్ణయ్య,సీనియర్ నాయకులు ఎం.నర్సింహారెడ్డి,కర్ణ సత్యనారాయణ, రంజిత్‌రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, హరిజన రాములు, రాంగోపాల్, యాదయ్య, సంజీవరెడ్డి, రవిందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నరెందర్‌రెడ్డి, యువ నాయకులు అంజియాదవ్, సాయి,అనిల్, రామకృష్ణ, రాజు, నరెందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

రూ. ఇరవై లక్షల చెక్కును అందజేసిన బ్యాంకు మేనేజర్

గోపాలపేట ఫిబ్రవరి1 ప్రభాతవార్త: గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం గోపాలపేట మండలంలోని బుద్ధారం గ్రామంలో గోపాలపేట గ్రామీణ వికాస బ్యాంకువారు ఏర్పాటు చేసిన ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్‌కర్నూల్ రిజినల్ మేనేజర్ వారణాసి రంజిత్ పాల్గొని మాట్లాడారు. వివిధ ఇన్సూరెన్సు పథకాలు, సామాజిక పథకాలు రుణ సదుపాయాలు వంటిపై ప్రజలకు వినిపించారు. అదే విధంగా రుణాలు క్రమబద్ధంగా చెల్లిస్తే మంచి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. అనంతరం ఎస్బిఐ ఇన్సూరెన్సు చేసి మృతి చెందిన కావాలి మన్యం కుటుంబానికి రూ.ఇరవై లక్షలు మంజూరు అయ్యాయి. ఎస్బిఐ ఇన్సూరెన్సు నుంచి వచ్చిన అట్టి చెక్కును మృతుని భార్య కావాలి సుమిత్రకు రీజినల్ మేనేజర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపేట గ్రామీణ వికాస బ్యాంకు మేనేజర్ శ్రీనివాస యాదవ్, నోడల్ ఆఫీసర్ సివిరమేశ్, ఫీల్డ్ అసిస్టెంట్లు సందీప్, సంజయ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

సిఐ రత్నంను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని కొత్తకోట పోలీస్ స్టేషన్ కు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే.రత్నంను గురువారం మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పల్లెపాగు ప్రశాంత్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పి కృష్ణారెడ్డి, యన్.జె. బోయోజ్,గోల్లబాబు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచుపల్లి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి,చర్లపల్లి సర్పంచ్ శేఖర్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ లతీఫ్,మున్సిపల్ కో ఆప్షన్ మిషేక్,జెసిపి రాములు,దేవరకద్ర నియోజకవర్గ నాయకులు,కొత్తకోట పట్టణ నాయకులు,మండల నాయకులు,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల మండల గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులకు కేటాయింపు

కథలప్ప, ఎంపీడీవో

వీపనగండ్ల, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త: మండలంలోని 14 గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా కలెక్టర్ నియమించినట్లు వీపనగండ్ల ఎంపీడీవో కథలప్ప బుధవారం తెలిపారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ వీపనగండ్ల మండలంలోని కొర్లకుంట, బొల్లారం.గ్రామపంచాయతీలకు ఇరిగేషన్ ఏఈ ప్రభు గోపాల్దిన్నె.పుల్గర్ జర్లకు.డిప్యూటీ తాహసిల్దార్ కృష్ణమూర్తి.తూముకుంట.నాగర్ల బండ తండాకు. వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్.వల్లభాపురం తండా.వీపనగండ్ల కు ఎంపీడీవో కథలప్ప.రంగవరం.సంపత్ రావు పల్లి.సంగినేనిపల్లికి.జి శ్రీనివాసరావు ఎంపీఓ గోవర్ధనగిరి.కలవరల్లకు.వరలక్ష్మీ.తహసిల్దార్ ను కేటాయించినట్లు ఆయన తెలిపారు.వీరు నేటి నుండి గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులుగా నియమితులు కాపాడారని వీరితోపాటు పంచాయతీ కార్యదర్శులు కూడా వీరికి సహకారం అందిస్తారని ఆయన తెలిపారు.వీరి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీల ప్రత్యేక పరిపాలన కొనసాగుతుందని ఆయన తెలిపారు.

పల్లెల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం

బిజినేపల్లి, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: పల్లెల అభివృద్ధిలో సర్పంచ్‌లది కీలక పాత్ర అని తహసిల్దార్ శ్రీరాములు, ఎంపిడిఓ కృష్ణయ్య అన్నారు. బిజినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బాలీశ్వర్ వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమంలో గురువారం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సర్పంచ్ బాలీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా పూర్తిస్థాయిలో సమస్యల పరిష్కారంలో తనవంతు పాత్ర పోషించారని చెప్పారు. ప్రజల సహకారం లేనిదే ఏ ఒక్క సమస్య పరిష్కారం కాదని అందరి సహకారంతో ముందుకు వెళ్లినట్లు చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ సిబ్బందిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎం

కొన్ని ఏళ్లుగా అద్దె భవనంలోనే..

ప్రభుత్వ భవనాలకు మోక్షం ఎప్పుడో?

రేవల్లిలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న తహసిల్దార్ కార్యలయం

రేవల్లి,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త: రేవల్లి మండల కేంద్రంగా ఏర్పక్ డి ఏడేళ్లు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేవు, శానాయిపల్లి,గౌరీ దేవి పల్లి,కొంకలపల్లి,చెన్నారం,చీర్కపల్లి,కేశం పేట కొత్త తండా,పాత తండా,బండరావి పాకుల,గొల్లపల్లి,పలు గ్రామాలతో కొత్త మండలంగా రేవల్లి 2016 లో ఆవిర్భవించింది.అదే సమయంలో తాహసిల్దార్ ఆఫీస్,పోలీస్ కార్యాలయం,మండల వ్యవసాయ కార్యాలయం,పలు ప్రభుత్వ కార్యాయాలను ఏర్పాటు చేసింది.అప్పటి నుంచి ఆయా భవనాలకు సొంత భవనాలు లేవు ఖాళీగా ఉన్న ప్రభుత్వం సామాజిక భవనాల్లో కార్యాలయంలో నిర్వహిస్తున్నారు.కొన్ని తాత్కాలిక భవనాల్లో వసతులు కొరవడి సిబ్బంది ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.ప్రత్యేక గదులు లేక అధికారిక సమావేశాలకు నిర్వహణకు అవస్థలు ఎదురువుతున్నాయి. తాహసిల్దార్ కార్యాలయ విధులతోపాటు సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలను కూడా తాసిల్దార్లకు అప్పగించడంతో కార్యాలయానికి ప్రజలు రైతులు రాక ఎక్కువైంది, వివిధ పనులపైవచ్చేవారితో రద్దీఎక్కువగా పెరిగింది.ఇలావచ్చేవారికి కూర్చున్నందుకు సైతం వసతిరోడ్డు పక్కనఉన్న చెట్ల కిందనే సేద తీరుతున్నారు. మండలపరిషత్ కార్యాలయ ఆవరణలోనూ అరకొరక వసతులు ఉన్నాయి. ప్రతిపాదన పంపిస్తాం... రెవెన్యూ కార్యాలయం తో పాటు పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు సొంత భవనాలు లేవు.ఉన్నత అధికారుల ఆదేశాలతో పోలీస్ స్టేషన్కు నూతన భవనం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారు.మిగిలిన శాఖలకు కొలువైన భవన నిర్మాణాలకు స్థలాల ఎంపికపై ఆయా శాఖల అధికారులకు ప్రతిపాదన పంపితే ప్రభుత్వానికి పంపిస్తాం.

పలించిన యువకుడి పోరాటం..

హర్షం వ్యక్తం చేస్తున్న పెన్షన్ లబ్ధిదారులు,గ్రామస్తులు

పెన్షన్ లబ్ధిదారులతో కలిసి కలెక్టర్‌కి పిర్యాదు చేస్తున్న రాములు, గ్రామస్తులు... గురువారం కాషింనగర్ గ్రామంలో పెన్షన్ డబ్బులు ఇస్తున్న నిర్వాహకులు

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 01, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతి నెల ఇచ్చే వృద్ధా ప్య,వితంతువు,వికలాంగుల పోన్షన్ డబ్బులు తీసుకోవడానికి వనపర్తి మండల పరిధిలోని కాశింనగర్ పెన్షన్ లబ్దిదారులు గత కొన్నేళ్లుగా నరకయాతన అనుభ వించేవారు.ప్రతి నెల వచ్చే పెన్షన్ డబ్బుల కోసం ప్రక్కనే ఉన్న మరో గ్రామం తిరుమలాపురంకే 5 కిలోమీటర్లు వెళ్లి నెలనెల పెన్షన్ తెచ్చుకునేవారు.ఆ సమస్యను ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి లబ్దిదారులు,గ్రామస్తులు తీసుకెళ్లిన కూడా ఎవరూ పట్టించుకోలేదు.ఇటీవల అదే గ్రామానికి చెందిన రేవల్లి రాములు అనే యువకుడు ఈ సమస్యను రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము,పోస్టల్ డిపార్మెంట్ ఉన్నతాధికారుల దృష్టికిమెయిల్,పోస్టల్ ద్వారాఫిర్యాదుచేశారు.అలాగే ఇటీవలలబ్దిదారులు, గ్రామస్థులతో కలిసి రాములు కలెక్టరేట్‌లో ప్రజావాణిలో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌కి కూడా ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించి చర్యలు చేపట్టిన అధికారులు ఫిబ్రవరి నెలకు సంబంధించినపెన్షన్ డబ్బులనుగ్రామంలోనే ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడంతో గురువారం గ్రామంలోనే పెన్షన్ డబ్బులు లబ్దిదారులకుఇచ్చారు.గత కొన్నేళ్లుగా ప్రజాప్రతినిధులవల్లకానీ సమస్యను రాములు అనే యువకుడు పరిష్కరించడంతో గ్రామస్తులు అతనికి కృతజ్ఞతలు తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌ని కలిసిన అలంపూరు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

అలంపూరు ఫిబ్రవరి1 ప్రభాతవార్త: హైదరాబాదులో అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్‌లో బిఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే గా కెసిఆర్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూరు ఎమ్మెల్యే విజయుడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

మండల ప్రత్యేక అధికారులు వీరే

చిన్నచింతకుంట,ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: గ్రామ సర్పంచ్‌ల కాలపరిమితి ముగియడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన తీసుకొచ్చింది. దీనిలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులు చిన్న వడ్డెమాన్, ఏదులాపూర్, నెల్లికొండి గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్‌గా ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, సీతారాంపేట ముచ్చింతల, స్పెషల్ అధికారిగాఆర్‌అండ్‌బి ఏఈశ్రీరామ్‌రెడ్డి, తిరుమలాపూర్, వడ్డెమాన్,ఉంద్యాల గ్రామాలకు ప్రత్యేక అధికారిగాతహసిల్దార్ సి. కృష్ణయ్య, బండర్‌పల్లి, లాల్‌కోట, పల్లమర్రి గ్రామాలకు ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, పర్దీపూర్,అప్పంపల్లి,గోప్యనాయక్ తండాగ్రామాలకు ఎంపిఓ అనిల్ కుమార్,దమగ్నాపూర్, దాసరిపల్లి,గూడూరు గ్రామాలకుఏఓ రాజేష్‌ఖన్నా, అల్లిపూర్, కురుమూర్తి గ్రామాలకు ఏఈ రఘు, చిన్నచింతకుంట, అమ్మాపూర్, మద్దూరు గ్రామాలకు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌లను జిల్లా కలెక్టర్ నియమించినట్లు ఎంపిడిఓ తెలిపారు. ప్రత్యేక అధికారులుగా నియమించబడిన అధికారులు నేడు పదవి బాధ్యతలు చేపడతారని ఆయన తెలిపారు.

నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలి

ఉట్కూర్,ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : జిల్లా రైతులకు సాగునీరందించే జిఓ 69 పేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించినందుకు జలసాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా ఆధ్వర్యంలో పాలమూరు న్యాయ యాత్రలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వంశీచందర్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఫిబ్రవరిలో జరిగే తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో పేట,కొడంగల్ ఎత్తిపోతల చేపట్టి, నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలనికోరారు.కార్యక్రమంలో శ్రీలక్ష్మి, ఉమా, సుధాకర్‌రెడ్డి, నగేష్‌గౌడ్, ఎల్. కేశవులు, ఖయ్యుం పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం వద్ద పడిగాపులు

చిన్నచింతకుంట, ఫిబ్రవరి01 ప్రభాతవార్త: ఆధార్ నమోదు కేంద్రం వద్ద మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు, బ్యాంకు ఖాతాలకు తదితర వాటికి ఆధార్‌కార్డు ప్రామాణికంగా మారింది. ఈ తరుణంలో ఆధార్ నమోదులో ఈకేవైసి, ఫోన్ నంబర్ లికు చేయడానికి అదేవిధంగా సరి కొత్తగ ఆధార్ కార్డుకై వివిధ గ్రామాల ప్రజలు ప్రతిరోజు ఆధార్ నమోదు కేంద్రానికి రావడం పోవడంగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ నమోదు కేంద్ర నిర్వాహకులు ప్రతిరోజు 40 మందికి ఆధార్ నమోదు చేస్తామని చెబుతున్నారు. కాని వందకు పైగా ప్రతిరోజు ఆధార్ నమోదు కేంద్రానికి రావడంతో ప్రజలు తమ టోకెన్ రాలేదని రోజుల తరబడి తిరుగుతున్నారు. మరోపక్క సిస్టం స్లోగా ఉందని నిర్వాహకులు తెలపడంతో మహిళలు ఆకలి దప్పికలను మాని నమోదు కేంద్రం వద్ద చెట్ల నీడన కూర్చుకుంటున్నారు. మండల మహిళా సమాఖ్యసభ్యులకు తమ ఆధార్ కార్డుకుఈకెవైసి తప్పనిసరిగా మారిందని ఏపిఎం విష్ణుచారి తెలిపారు. ఈకేవైసికై సుమారు 5 వేలకు పైగా మహిళా సభ్యులు ఉంటారని అని తెలిపారు. ప్రతిరోజు ఆధార్ నమోదు కేంద్రం వద్ద ప్రజలు గుంపులుగా ఉండడంతో చేసేది లేక సభ్యులు వెనుతిరుగుతున్నారని ఆయన తెలిపారు. మండల తహసిల్దార్ చొరవ చూపి మరోఆధార్ నమోదు కేంద్రాన్నిఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ఆధార్ నమోదు కేంద్రం వద్ద ధరల పటికను ఏర్పాటు చేసేలా రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు. రేషన్ బియ్యానికి వేలిముద్రలు సరిగా రాక లబ్దిదారులు తమ ఆధార్‌కార్డు ఈకేవైసి చేసుకునేందుకు వస్తూపోతున్నారు. ఇప్పటికైనా నిర్వాహకులు ఎక్కువ సంఖ్యలో ఆధార్ నమోదు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆధార్ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న ప్రజలు

ఓటరు జాబితాను పకడ్బందీగా చేపట్టాలి

▶▶ గద్వాల ఆర్డీఓ చంద్రకళ ▶▶ ఓటరు జాబితాను పరిశీలించిన ఆర్డీఓ

ఇటిక్యాల,ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో 18 ఏళ్లున్న అర్హులైన వారికి కొత్తగా ఓటుహక్కు కల్పించాలని అలాగే చనిపోయిన వారిని పకడ్బందీగా గుర్తించి మరణ ధృవపత్రం ఆధారంగా కుటుంబసభ్యుల అనుమతితో తొలగించాలని అలాగే మార్పులు, చేర్పుల దరఖాస్తులను బిఎల్వోలు, సంబంధిత సూపర్‌వైజర్లు పకడ్బందీగా విచారించి పూర్తి చేయాలని ఆర్డీఓ చంద్రకళ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం తహసిల్దార్ కార్యాలయానికి గద్వాల ఆర్డీఓ చంద్రకళ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నరెందర్ సూపర్‌వైజర్లు, బిఎల్ఓలతో ఓటరు జాబితాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటికే బిఎల్ఓల యాప్‌లో ఆన్‌లైన్ 18 ఏళ్లు నిండిన వారు కొత్తగా ఓటుహక్కు దరఖాస్తు చేసుకోవడంతో వారి విద్యార్హత ఆధారంగా విచారించి ఓటుహక్కు కల్పించేలా ఫామ్ 6ను పూర్తి చేయాలని, అలాగే తొలగింపు కోసం ఫామ్ 7ను పూర్తి చేయాలని, మార్పులు, చేర్పుల కొరకు చేసుకున్న ఫామ్ 8ను బిఎల్వోలు, సూపర్‌వైజర్లు విచారించి దరఖాస్తులను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఫిబ్రవరి 8వ తేదీన 2024 ఓటరు జాబితాను ఎన్నికల సంఘంవిడుదల చేస్తుండగా వచ్చినఇటిక్యాల,మానవపాడు మండలాల దరఖాస్తులను ఆర్డీఓ చంద్రకళ పరిశీలించారు.సమావేశంలో తహసిల్దార్ నరెందర్, ఎర్రవల్లి మండల ఇంఛార్జి తహసిల్దార్ నందిని, ఎన్నికల డిటి వేణుగోపాల్‌రెడ్డి,సీనియర్‌అసిస్టెంట్ అజిత్,సర్దార్‌పాషా, ఆర్ఐ లుభీమ్‌సేన్‌రావు,సుదర్శన్‌రెడ్డి,రెవెన్యూసిబ్బంది బిఎల్వోలు పాల్గొన్నారు.

ఓటరు జాబితా దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీఓ చంద్రకళ

జిల్లాను నంబర్ వన్‌గా నిలపాలి

ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తాం : మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 01 ప్రభాతవార్త: ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. విద్యాయాత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మాడ్రన్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ కాంటెంట్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ప్రతి పాఠశాలలో కనీస సౌకర్యాలైన టాయిలెట్లు, తాగునీరు, ఇతర వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలో లైబ్రరీలను ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రతి పాఠశాలకు విద్యామిత్ర మ్యాగజైన్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని త్వరలోనే విద్య మిత్ర మ్యాగజైన్‌ను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. రానున్న 40 రోజులు పదవ తరగతి విద్యార్థులు బాగా చదివి పదికి పది జిపిఎ సాధించి జిల్లాను మొదటి ర్యాంకులో నిలపాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్‌నగర్ పట్టణంలో ఉన్న రెండు గ్రంథాలయాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని, మహబూబ్‌నగర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇంజనీ రింగ్ కళాశాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చదువుతోపాటు విషయ పరిజ్ఞానం ఉండేందుకు ప్రతి ఇంటిలో వార్తా పత్రికలు వేయించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాలల బాగుకోసం పూర్వ విద్యార్థులు సహకారం అందించాలని కోరారు. జిల్లా విద్యాశాఖఅధికారి రవిందర్,ఏఎంఓ శ్రీనివాస్, సీఎంగా బాలు యాదవ్, రిటైర్డ్ ఎన్జీఓల సంఘం అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

డిజిటల్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, డీఈఓ

డిజిటల్ పుస్తకాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

- బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పద్మజారెడ్డి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ః బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పద్మజా రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పట్టణ నాయకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పదేండ్లలో మోడీ ఎన్నో పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశాన్ని మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. 500ఏండ్ల నాటి హిందువుల కల భారతీయుల ఆరాధ్య దైవం అయోధ్య రాముడికి గుడి కట్టించిన ఘనుడు మోడీ అని కొనియాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందన్నారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది మోడీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు మిథున్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అచ్చుగట్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

- మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా వితరణ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి1,ప్రభాతవార్తః మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని టచ్ అనాథాశ్రమంలో బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదినం ఫిబ్రవరి 3న ఉన్న సందర్భంగా అనాథాశ్రమంలో నిత్యావసరాలు అందజేసినట్లు మాజీ ముడా డైరెక్టర్ ప్రీతం తెలిపారు. శనివారం లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా జడ్చర్లలోని చంద్రా గార్డెన్‌లో నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నాయకుల, కార్యకర్తలను కోరారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ఎస్పీ

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 1,ప్రభాతవార్త : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లాలో ఆపరేషన్ స్మైల్ 10 కార్యక్రమం జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించడం జరిగిందని,నెల రోజులలో వనపర్తి జిల్లాలో బాలకార్మికులను పనిలో పెట్టుకొన్న వారిపై 13 ఎఫ్ఐఆర్ జారీ చేశారు.101మంది బాలకార్మికుల ను విముక్తి కల్పించడం జరిగిందని.అందులో 83మంది బాలురు, 18 బాలికలు మొత్తం 101 సిడబ్ల్యూసి చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ వారికి అప్పచెప్పి బాలకార్మికుల యజమానులకు, బాల కార్మికుల తల్లిదండ్రులను పిలిచింది వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు.తల్లిదండ్రులు తమ తాత్కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పిల్లల భవిష్యత్తును నాశనం చేయరాదని సూచించారు.జిల్లాలో బాల కార్మికులు లేకుండా ప్రజలందరూ సహకారం అందించాలని ఎస్పీ కోరారు.చిన్న పిల్లలు వెట్టి చాకిరికి గురికాకుండా వారి మొహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టు కున్న, శారీరకంగా, మానసికంగా మరియు లైంగిక ఇబ్బందులు ఎదుర్కొంటే స్థానిక పోలీసు అధికారులకు గానీ,1098 లేదా డయల్ 100 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతా మని ఎస్పీ పేర్కొన్నారు.బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్ 10 బృందంలో పని చేసిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని,వివిధ డిపార్ట్మెంట్ అధికారులకు ఎస్పీ అభినం దనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అంజద్,హెడ్ కానిస్టేబుల్ సుగుణ కానిస్టేబుల్స్ ఆంజనేయులు స్వామి నరసింహ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి

నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న మాజీ ఎంపీ మంద

ఇటిక్యాల ఫిబ్రవరి 1 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ పార్లమెంటు నుంచి ఎన్నికల్లో పోటిచేసేందుకు ఆసక్తి చూపుతూ గురువారం గాంధీభవన్లో మాజీ ఎంపీ మంద జగన్నాథం దరఖాస్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా తాను నాగర్‌కర్నూల్ పార్లమెంటు నుండి నాలుగు సార్లు ఎంపీగా పనిచేశానని కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని ఆయన కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తన దరఖాస్తు పరిశీలించాలని కాంగ్రెస్ పార్టీలో చేరినప్పుడు కాంగ్రెస్ పెద్దలు తనకే నాగర్‌కర్నూల్ పార్లమెంటు టికెట్ కేటాయిస్తామని హమీ ఇవ్వడం జరిగిందని నాగర్‌కర్నూల్ పార్లమెంటు నుండి నాలుగుసార్లు ఎంపీగా గెలిచి ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని అదే విధంగా తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించి తనకు పార్లమెంటు స్థానాన్ని కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ కోరారు.

బిజెపిదే విజయం

బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పద్మజారెడ్డి

రాష్ట్ర నాయకుడు మిథున్‌రెడ్డి

ముచ్చటగా మూడోసారి మోడీనే మరోసారి వాల్ పెయింటింగ్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 01 ప్రభాతవార్త : కేంద్రంలో ముచ్చటగా మూడోసారి మోడీ ప్రభుత్వమే ఏర్పడుతుందని బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పద్మజారెడ్డి, రాష్ట్ర నాయకుడు మిథున్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని రామచంద్రపురం, మంచన్‌పల్లి గ్రామాల బిజెపి పార్టీ శాఖ ఆధ్వర్యంలో మరోసారి మోడీ సర్కార్ వాల్ పెయింటింగ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నారాయణయాదవ్, అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, బిజెపి మండల అధ్యక్షులు రాజుగౌడ్, కిరణ్‌కుమార్‌రెడ్డి, వివిధ గ్రామాల బూత్ ప్రెసిడెంట్‌లు శివకుమార్, శాంతకుమార్, బోయ వెంకటేష్, తిరుమలేష్, రాజేందర్‌రెడ్డి,జామ్‌శ్రీను, నారాయణ, శ్రీరాములు, రాచల శ్రీధర్, సీనియర్ బిజెపి నాయకులు, మండల నాయకులు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సన్మానం: సర్పంచ్ పదవి ముగిసిన సందర్భంగా తమ నివాసానికి ఆహ్వానించి పాలమూరు నియోజకవర్గం ధర్మాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, చౌదర్‌పల్లి గ్రామ సర్పంచ్ శంకరమ్మ, మణికొండ గ్రామ సర్పంచ్ గంగన్నను బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకురాలు పద్మజరెడ్డి, కన్వీనర్ అచ్చుగట్ల అంజయ్య,మండల అధ్యక్షులు రాజుగౌడ్,పాండురంగారెడ్డి, జామ్‌శ్రీను, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం

లింగాల,ఫిబ్రవరి1 ప్రభాతవార్త: అచ్చంపేట సబ్ స్టేషన్లలో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ అప్పలనాయుడు గురువారం తెలిపారు. శుక్రవారం 132/33 కెవి సబ్ స్టేషన్లలో పనులు జరుగుతున్నాయని మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు మండలంలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని రైతులు, వ్యాపారస్తులు సహకరించాలని కోరారు.

పీయూ రిజిస్ట్రార్‌గా పిండి పవన్‌కుమార్ బాధ్యతలు

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి01 ప్రభాతవార్త: పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా ప్రొ॥ పిండి పవన్‌కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు అధ్యాపక బృందం విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఒప్పంద అధ్యాపకుల సంఘం తరపున మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యూని వర్సిటీ అభివృద్ధిలో అందరు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రవికుమార్, డా.జంగం విశ్వనాథ్, డా.అర్జున్‌కుమార్, డా. భూమయ్య,డా. శ్రీధర్‌రెడ్డి, డా. ప్రభాకర్‌రెడ్డి, డా. బషీర్ అహ్మద్,కరుణాకర్‌రెడ్డి,గాలెన్న,ఈశ్వర్, రవికాంత్,డా. నాగసుధ, జయనాయకి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి పక్కనే డస్ట్..

- ఇష్టారీతిగా నిల్వలు.. పట్టించుకోని అధికారులు
- అవస్థలు పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త ః జాతీయ రహదారి పక్కనే డస్ట్ నిల్వలు ఉంచడంతో కండ్లల్లో మట్టి పడుతుండడంతో ప్రయాణికులు, వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మూసాపేట మండలం పోల్కంపల్లి శివారులో క్రషర్ ఏర్పాటు చేశారు. అయితే అక్కడ డస్ట్ నిల్వలను తీసుకొని అమిస్తాపూర్ సమీపంలోని ఓ వెంచర్ వద్ద జాతీయ రహదారి పక్కనే నిల్వ చేస్తున్నారు. వీటి సమీపంలోనే సాక్షి గణపతి ఆలయం కూడా ఉన్నది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గాలికి డస్ట్ కండ్లలో పడుతుండడంతో పలుమార్లు రోడ్డు ప్రమాదాలు కూడా జరిగాయి. రహదారి పక్కన నిల్వలు ఉంచరాదని నిబంధనలు ఉన్నా నిర్వాహకులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. పోల్కంపల్లి వద్ద క్రషర్ ఏర్పాటు చేసి ఇక్కడ డస్ట్ నిల్వ చేయడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులుస్పందించి నిల్వలను రోడ్డుకు దూరంగా ఉండేలా చేసుకోవాలని కోరుతున్నారు.

జాతీయ రహదారి పక్కనే నిల్వ చేసిన డస్ట్ దంపులు